10CTR1:10CTR1.qxd 9/9/2026 11:27 PM Page 1



తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

30 ఏళ్ళ ప్రస్థానం 30 వార్త వార్షికోత్సవం 1996 - 2026

# గంజాయి నిర్మూలనపై నిరంతరం ప్రత్యేక డ్రైవ్



**జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు - ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 200 మందికి పరీక్షలు**

తిరుపతి క్రైమ్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:

మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణానికి ప్రజలు, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు పోలీసు శాఖతో కలిసి పనిచేయాలని తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు సబ్ డివిజన్ వారీగా పరీక్షల్లో నిర్వహించడం మామూలే. ఇందులో భాగంగా చంద్రగిరి డియస్పి బి. ప్రసాద్ ఆధ్వర్యంలో తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్లో బుధవారం ఉదయం గంజాయి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రగిరి డియస్పి మాట్లాడుతూ నిరంతరం గంజాయిపై ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని చెర్లపల్లెలో పరీక్షలు నిర్వహించారని తెలిపారు. మొత్తం 200 మందికి పరీక్షలు నిర్వహించగా, ఒక వ్యక్తికి పాజిటివ్‌గా నిర్ధారణ అయింది అని అన్నారు. పాజిటివ్‌గా గుర్తించిన వ్యక్తిపై నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టనున్నారు వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐ మద్దయ్యాచారి, ఎస్ఐలు లోకేష్ కుమార్, జ్యోతితో పాటు తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మరో రెండు వారాల్లో

# వారంతా మాజీలే

**- ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 65మంది జడ్పీటిసిలు.. 780మంది ఎంపిటిసిలు !!**

**- ఈనెల 23,24తో ముగియనున్న ఐదేళ్ల గడువు .. ఎన్నికల వరకు స్పెషలాఫీసర్లు ..?**

కుప్పం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

పంచాయతీరాజ్ వ్యవస్థలో కీలకమైన ఎంపి టిసిలు, ఎంపిపిలు, జడ్పీటీసిలు మరో రెండు వారాల్లో మాజీలు కానున్నారు. ఈనెల 23న ఎంపిటిసిలు, 24న జడ్పీటిసిల పదవీ కాలం ముగి యనుంది. ఉమ మ్మడి చిత్తూరు జిల్లాలో 65మంది జడ్పీటిసిలు, దాదాపు 780 మంది ఎంపిటిసిలు మాజీలు కానున్నారు. వీరిలో అత్యధికులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే. ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిషత్ పదవీకాలం సైతం ముగియనుంది. 2020 మార్చి 7న ఎన్నికలకు నోటిఫికేషన్ ప్రకటించారు. అదే ఏడాది మార్చిలో పలువురు ఎంపిటిసిలు, జడ్పీటిసీలు ఏకగ్రీవ ం అయ్యారు. అయితే 2021లో పూర్తిస్థాయిలో స్థానిక ఎన్నికలు జరిగిన విషయం విదితమే. 2021 ఏప్రిల్ 8న పోలింగ్ జరగ్గా అనంతరం కోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ అదే ఏడాది సెప్టెంబర్ 19న చేపట్టారు. అనంతరం సెప్టెంబర్ 23,24 తేదీల్లో ఎంపిటిసిలు, జడ్పీటిసిలు బాధ్యతలు చేపట్టారు. 2021లో జరిగిన ఎన్నికల ఫలితాలు ఓసారి పరిశీలిస్తే అప్పట్లో అధికారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు దాదాపు అన్నిచోట్ల విజయం సాధించారు. మండల పరిషత్, జడ్పీస్థానాలు కైవశ ం చేసుకున్నారు. 2021 స్థానిక ఎన్నికలను అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సిఎం చంద్రబాబునాయుడు బహిష్కరించారు. అయితే అప్పటికే నామినేషన్లు దాఖలు చేసిన పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు కూడా తెదేపా తరపున గెలిచారు. ఏదిఏమైనా ఈనెలాఖరుతో తాజా మాజీలు అవుతున్న ప్రజాప్రతినిధుల్లో ఎంతమందికి త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో మరలా అవకాశం దక్కుతుందో వేచి చూడాల్సి ఉంది. కాగా పరిషత్ ఎన్నికలు జరిగే వరకు మండలాలకు ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించే అవకాశాలు కన్పిస్తున్నాయి.

# సామాన్య భక్తులకే ప్రాధాన్యత !

**-బ్రహ్మోత్సవాలకు సిద్ధమైన విస్తృత ఏర్పాట్లు**



తిరుమల, సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:

శ్రీవారికి తొమ్మిదిరోజులు నిర్వహించే సాలకట్ల బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. తొలిఘట్టంగా ఈనెల 14వతేదీ సోమవారం రాత్రి అంకురార్పణతో శ్రీకారం చుట్టనున్నారు. 15వతేదీ మంగళవారం సాయంత్రం ధ్వజారోహణంతో ఉత్సవాలు మొదలవుతాయి. తొలిరోజురాత్రి తొలివాహనంగా పెద్దశేషవాహన సేవతో శ్రీవారి వాహనసేవలకు శ్రీకారం చుడతారు. ఈ ఏడాది అధికమాసం రావడంతో ఈనెల 15వతేదీ నుండి 23వరకు సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు, అక్టోబర్ 12నుండి 20వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో సామాన్యభక్తుల దర్శనాలకే అధిక ప్రాధాన్యతనివ్వనున్నట్లు టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి వెల్లడించారు. బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిదిరోజులు విఐపి బ్రేక్ దర్శనాలు, వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలుతోబాటు 300 రూపాయలు ఆన్‌లైన్ దర్శనాలు, ఆర్జితసేవలు కూడా రద్దుచేశారు. బ్రహ్మోత్సవాల్లో పూర్తిగా సర్వదర్శనం మాత్రమే అమలుచేస్తారు. భక్తుల రద్దీకి తగ్గట్లు 10లక్షలు లడ్డూలు బఫర్ స్టాక్ ఉంచుతున్నారు.

**-సెప్టెంబర్ 15న సిఎం పట్టువస్త్రాలు:**

సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో తొలిరోజు రానున్న మంగళవారం రాత్రి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. అదేరోజు సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి 9గంటలకు పెద్దశేషవాహనసేవ జరుగుతాయి. బ్రహ్మోత్సవాల్లో అశేషసంఖ్యలో విచ్చేసే భక్తులకు సేవలందించేందుకు దాదాపు నాలుగువేలమంది శ్రీవారి సేవకులు ,ఆరువేలమంది పారిశుధ్యసిబ్బంది అదనంగా ఏర్పాటుచేశారు. అంగరంగవైబవంగా, విజయవంతంగా ఈ ఏడాది రెండు బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నారు.

# స్థానిక ఎన్నికలకు సిద్ధమవ్వండి

**వైసిపి శ్రేణులకు రోజా, కరుణాకర్‌రెడ్డి పిలుపు**



పుత్తూరు (నగరి), సెప్టెంబరు 9 ప్రభాతవార్త :

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు నగరి నియోజకవర్గంలోని రెండు మునిసిపాలిటీలు, అయిదు మండలాల పార్టీ శ్రేణులు సిద్ధమవ్వాలని వైసిపికి చెందిన పర్యాటక శాఖ మాజీ మంత్రి ఆర్.కె.రోజా, తిరుపతి, చిత్తూరు జిల్లాల అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం నగరి పట్టణంలోని మాజీ మంత్రి కార్యాలయంలో వైసిపి నాయకులకు క్యాడర్ రిజిస్ట్రేషన్ గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాడర్‌ను బలోపేతం చేసి, పార్టీ శ్రేణులను ఎన్నికలకు సిద్ధం చేయడంలో గుర్తింపు కార్డులు కీలకమని పేర్కొన్నారు. ప్రతి వార్డు, పంచాయతీల్లో పార్టీ బలాన్ని మరించి పెంచి అధికార పక్షానికి ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చేలా క్యాడర్ సమాయత్తమవ్వాలని సూచించారు. అలాగే మునిసిపాలిటీలు, పంచాయతీల్లోని ప్రతి వార్డులోనూ అభ్యర్థులను బరిలో నిలిపి వారిని గెలిపించేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ క్యాడరంతా ఐక్యంగా పనిచేసి వైసిపి సత్తా చాటాలన్నారు.

**గుర్తింపు కార్డు జేబులో వుంటే...జగనన్న గుండెల్లో వున్నట్టే : రోజా**

కూటమి ప్రభుత్వం ఏం ఉద్ధరించిందని ప్రజలు కూటమి పార్టీలకు స్థానిక సంస్థల్లో ఓట్లేస్తారని మాజీ మంత్రి ప్రశ్నించారు. కూటమి పార్టీలపై నమ్మకంతో ఓట్లేసిన ప్రజలు గత రెండున్నర ఏళ్ల పాలనలో తీవ్ర నిరాశకు గురయ్యారని పేర్కొన్నారు. స్థానిక సంస్థ ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైసిపిని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా వున్నారని తెలిపారు. అందుకే కూటమి నాయకులు వైసిపి నాయకులను బెదిరించి, కేసులు పెట్టి లొంగదీసుకునే దుష్ట ప్రయత్నాలు మొదలుపెట్టారని విమర్శించారు. ఎలాగూ టిడిపి నాయకులకు జనంలోకి వెళ్లే ధైర్యం లేదన్నారు. అధికారంలోకి వున్నపుడు రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేయాలని జగనన్న చెపితే. ప్రస్తుతం కూటమి పార్టీ ప్రభుత్వం మాత్రం వైసిపికి అనుకూలంగా వుండేవారికి సంక్షేమ పథకాలు అందించడం లేదని తెలిపారు. రిజర్వేషన్ల ప్రకారం అభ్యర్థుల ఎంపిక విషయంలో క్యాడర్ ఇప్పటి నుంచే ఒక నిర్ణయానికి రావాలని సూచించారు. సమావేశంలో నియోజకవర్గ పరిశీలకుడు రాహుల్ రాజారెడ్డి, నగరి, పుత్తూరు మునిసిపల్ మాజీ చైర్మన్లు, వైస్‌చైర్మన్లు నీలమేఘం, ఎ.హరి, డి.జయప్రకాశ్ (చిట్టి), వెంకటరత్నం, పుత్తూరు ఎంపిపి మునివేలు, నగరి, పుత్తూరు మునిసిపల్ పార్టీ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, ఏకాంబరం, రాష్ట్ర కమిటీ నాయకులు కాయం గాంధి, రవీంద్ర, గుణశేఖర్, శేఖర్‌రాజు, శ్యామ్‌లాల్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

బాబు రాష్ట్రాన్ని వినాశనం నుంచి

# వికాసం వైపు తెస్తున్నారు !!

**- ఆర్టీసీ వైస్‌చైర్మన్ పిఎస్ మునిరత్నం**

**- ఎమ్మెల్సీ భరత్ రక్తాభిషేకం ప్రజలకా.. తెదేపా కార్యకర్తలకా ..?**

**- పెద్దిరెడ్డి కుప్పాన్ని నాశనం చేశారు !!**



కుప్పం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

స్కిల్ డెవలప్‌మెంట్ కేసు అంటూ 2023లో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సిఎం చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్ట్ చేసిన రోజు చరిత్రలో చీకటి రోజు అని ఆర్టీసీ వైస్‌చైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆర్టీసీ వైస్‌చైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, కన్వీనర్ ఆర్. చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు ప్రస ంగించారు. సిఎం చంద్రబాబుపై తప్పుడు కేసు పెట్టి 53రోజులు జైలులో ఉంచారని, ఇది అప ్పటి సిఎం వైఎస్ జగన్ కుట్రపూరితంగా చేసిందేనన్నారు. చంద్రబాబు అరెస్టకు నిరసనగా దేశవిదేశాల్లో తెలుగు ప్రజలు, మహిళలు రోడ్లపై వచ్చారన్నారు. సిఎం సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి యాత్ర చేపట్టారన్నారు. సిఎం చంద్రబాబు అక్రమ కేసులో కడిగిన ముత్యంలా బయటకు వచ్చారన్నారు. వైఎస్సార్సీ పాలన విధ్వంసంతో సాగిందన్నారు. కుప్పంలోనే అప్పట్లో చంద్రబాబును అడ్డుకున్నారన్నారు. తెదేపా నేతలు 600మందిపై కేసులు బనాయించారన్నారు. కుప్పంపై జగన్ కక్ష గట్టారన్నారు. కుప్పానికి పులివెందుల సంస ్కృతి తెచ్చారన్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుప్పాన్ని నాశనం చేశారన్నారు. జగన్ బిసిల ద్రోహి అని విమర్శించారు. సిఎం చంద్రబాబు రాష్ట్రాన్ని వినాశనంనుంచి వికాసం వైపు తెస్తున్నారన్నారు. కుప్పంలో ఎమ్మెల్సీ భరత్ కుప్పం ప్రజలకు లేదా తెదేపా కార్యకర్తలకు రక్తాభిషేక ం చేస్తారా అని ప్రశ్నించారు. సమావేశంలో ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, మాజీ సర్పంచ్ గోపీనాథ్, ఏరియా ఆస్పత్రి వైస్‌చైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్, క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్, కార్పోరేషన్ డైరెక్టర్లు వేణుగోపాల్, తిరుమగళ్, నేతలు సత్యేంద్రశేఖర్, వెంకటరమణ, అప్పు, సుగుణమ్మ, శారదమ్మ, బాబు, రమేష్ పాల్గొన్నారు.

## మట్టి వినాయకులనే తయారుచేయండి

**-బొమ్మల క్వార్టర్స్‌లో ఉత్సవ కమిటీ**



తిరుపతి, సెప్టెంబర్ 9ప్రభాతవార్త:

రాబోయే వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో బాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ కోరింది. భక్తితో గణపయ్యను ప్రతిష్టించడమే కాకుండా, విగ్రహం మట్టితోనే తయారుచేయాలని సూచించింది. మంగళంలో బొమ్మలక్వార్టర్స్ లో కార్మికులతో కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్ ,సభ్యులు గుండాల గోపినాథ్‌రెడ్డి, కరాటే శ్రీనివాస్, హేమకిరణ్, చెన్నం నవీన్, దీపక్ యాదవ్, చంద్రశేఖర్, రాంకుమార్, తొండము నాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, నవీన్‌లు సందర్శించారు.

వృద్ధ మహిళ హత్య కేసు

# 24 గంటల్లో ఛేదన

**ఇద్దరు నిందితుల అరెస్ట్**

**బంగారు ఆభరణాలు, నగదు, సెల్‌ఫోన్ స్వాధీనం**





రైల్వే కోడూరు అర్బన్, సెప్టెంబర్ 9,ప్రభాతవార్త.

రైల్వే కోడూరు పట్టణంలోని వినాయకనగర్‌లో 70 ఏళ్ల వృద్ధ మహిళ రాజుపాలెం మంగమ్మ హత్యకు గురైన ఘటనపై మంగళవారం రోజు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. కోడూరు టౌన్ సీఐ చంద్రశేఖర్, కోడూరు రూరల్ సీఐ డి. శ్రీనివాసులు, చిట్వేల్ ఎస్ఐ వినోద్ కుమార్, రైల్వే కోడూరు ఎస్ఐ ప్రసాద్ రెడ్డి,సిబ్బందితో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు నిర్వహించారు. కేసు ఛేదనలో భాగంగా డాగ్ స్క్వాడ్, ఫోరెన్సిక్, ఫింగర్‌ప్రింట్స్, డ్రోన్ సర్వైలెన్స్, సీసీటీవీ ఫుటేజీ విశ్లేషణ వంటి శాస్త్రీయ, సాంకేతిక పద్ధతులను సమర్థవంతంగా వినియోగించారు. ఘటనాస్థలంలో లభించిన భౌతిక ఆధారాలను సేకరించి, సాంకేతిక ఆధారాలను విశ్లేషిస్తూ అనుమానితులను విచారించారు. ప్రాథమిక దర్యాప్తులో మృతురాలు ఒంటరిగా నివసిస్తున్నట్లు గుర్తించారు. ఆమె వద్ద ఉన్న సుమారు 4 తులాల బంగారు ఆభరణాలు కనిపించకపోవడంతో, బంగారు ఆభరణాల కోసం హత్య జరిగి ఉండవచ్చనే కోణంలో దర్యాప్తు కొనసాగించారు. దర్యాప్తులో లభించిన ఆధారాలు, పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారంతో వినాయకనగర్‌కు చెందిన జైనూ బీ (47), ఆమె కుమారుడు ఇస్సాక్ (28) లను అదుపులోకి తీసుకుని విచారించగా, నేరానికి సంబంధించిన కీలక వివరాలు వెలుగులోకి వచ్చాయి. విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం, మృతురాలు మంగమ్మను ఇంటిలోకి పిలిపించి, ఆమెపై దాడి చేసి హత్య చేసిన అనంతరం, ఆమె ధరించిన బంగారు గొలుసు, చెవికమ్మలు మరియు ఉంగరాన్ని తీసుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. అనంతరం నేరానికి సంబంధించిన ఆధారాలను తొలగించేందుకు ప్రయత్నించి, మృతదేహాన్ని ఇంటి బయటకు తీసుకువచ్చి సందులో పడేసినట్లు తెలిసింది. నిందితుడు ఇస్సాక్ మృతురాలి బంగారు చెవికమ్మలను పాన్ బ్రోకర్ షాప్‌లో కుదువ పెట్టి రూ.5,000/ తీసుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. నిందితులిద్దరినీ అరెస్ట్ చేసి, మృతురాలికి చెందిన బంగారు ఆభరణాలు, నగదు, నేరానికి ఉపయోగించిన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఇస్సాక్ వద్ద నుంచి ఒక సెల్‌ఫోన్ స్వాదినపరుచుకున్నారు. దర్యాప్తులో నిందితుడు ఇస్సాక్‌పై గతంలో రైల్వే కోడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 3 దొంగతనం కేసులు, రాజంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో 2 దొంగతనం కేసులు, పుల్లంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో 1 దొంగతనం కేసు నమోదై ఉన్నట్లు వెల్లడైంది. ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేయడంలో కీలక పాత్ర పోషించిన సిబ్బందిని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ప్రత్యేకంగా అభినందించారు.

## తనయుడు కోసం వెళ్లి తండ్రి మృతి



పెళ్లకూరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :

మండలంలోని వడ్డీ పాలెం వద్ద నిర్మిస్తున్న కోళ్ల ఫారం రహదారి విషయంలో తెలుగుదేశం, వైసిపి పార్టీల నాయకుల మధ్య జరిగిన గొడవల్లో తన కుమారుడు ను కొట్టారన్న ఆక్రోషంలో వడ్డిపల్లి గ్రామానికి చెందిన వలిపి. బాలయ్య అనే వ్యక్తి ఘటనా స్థలానికి వెళ్లి మాట్లాడుతూ ఒక్కసారిగా కుప్పకూలిపోవడంతో వెంటనే పెళ్లకూరు వైద్యశాలకు తరలించి అక్కడ నుంచి నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలుస్తుంది. మృతి చెందిన బాలయ్య తెలుగుదేశం పార్టీ కార్యకర్త 137 బూత్ ఇన్చార్జ్ అని తెలుస్తుంది. ఈ విషాద సంఘటనతో గ్రామంలో ఒక్కసారిగా విషాద శాయలు అల్లుకున్నాయి.

# బ్రహ్మోత్సవాలు పగడ్బందీగా నిర్వహించాలి



**జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు**

కాణిపాకం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో జరుగనున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను ఎలాంటి అవాంగరాలు లేకుండా భక్తులకు పూర్తి భద్రత, సౌకర్యాలు కల్పిస్తూ పగడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేసి ఏర్పాట్లు పూర్తి చేయాలని సంభందింత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. కాణిపాకం దేవస్థానంలో సెప్టెంబర్ 14 నుండి జరుగనున్న స్వామి వారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఆలయ ఛైర్మన్ వి.మణినాయుడు, ఈఓ కె.పెంచల కిషోర్‌లతో కలసి వివిధ ప్రభుత్వశాఖల జిల్లా స్థాయి అధికారులతో బుధవారం స్థానిక ఈఓ కార్యాలయం సమావేశ మందిరంలో సమన్వయ కమిటి రెండవ విడత సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాణిపాకం ఆలయంలో సెప్టెంబర్ 14 నుండి అక్టోబర్ 4 వరకు స్వామివారి వార్షిక బ్రహోత్సవాలు జరుగుతుందని తెలిపారు. ఈమేరకు ఆయా శాఖలకు కేటాయించిన బాధ్యతలను స ్పష్టంగా నిర్దేశించి వాటిని సమర్థ వంతంగా అమలు చేయాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ ఆలయంలో జరుగనున్న సెప్టెంబర్ 14 నుండి 21 రోజుల పాటు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను ఆగమోక్తంగా సంప్రదాయ రీతిలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా వైభవంగా నిర్వహించడానికి అధికారులు సమన్వయంతో తగు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల రోజుల్లో శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈసమావేశంలో ఆలయ ఛైర్మన్ వి.మణినాయుడు, ఈఓ కె.పెంచల కిషోర్, , డిప్యూటీ ఈఓ సాగర్‌బాబు,ఆలయ ఉభయదారులు కమిటీ ఛైర్‌పర్సన్ శివశకంకరి, ఆర్డీఓ శ్రీనివాసులు, డీఎస్సీ వెంకట రమణ, జిల్లా ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి, డీఎంఅండ్‌హెచ్ నాగ శశిభూషణ్‌రెడ్డి,, అడిషనల్ డీఎంఅండ్‌హెచో వెంకట ప్రసాద్,దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ చిట్టెమ్మ,ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్, స్థానాచార్యులు పణిస్వామి, ట్రాన్స్‌కో, ఏడీఈ ఆరుల్, ఆలయ ఏఈఓలు ప్రసాద్, హరిమాధవరెడ్డి ఎస్వీ.కృష్ణారెడ్డి, ధనపాల్, ధనుంజయ, చిత్తూరు రూరల్ సీఐ శ్రీదర్‌నాయుడు, స్థానిక ఎస్సై నరసింహులు, పిఆర్ ఏఈ ప్రసాద్‌నాయుడు, వివిధ ప్రభుత్వశాఖల అధికారులు పాల్గొన్నారు.

31వ సిఐఐ భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లపై

## చీఫ్ సెక్రటరీ వీడియో కాన్ఫరెన్స్..



..తిరుపతి కలెక్టరేట్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, భారత పరిశ్రమల సమాఖ్య, కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో విశాఖపట్నంలో నవంబర్ 12, 13 తేదీల్లో నిర్వహించనున్న 31వ సిఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్ బుధవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పాల్గొన్నారు. సి ఐ ఐ సమ్మిట్‌కు ముందు ఆగస్టు, సెప్టెంబర్‌లలో దేశీయ, అంతర్జాతీయ రోడ్‌షోలు, అక్టోబర్‌లో విశాఖపట్నం, కాకినాడ, అమరావతి, అనంతపురం, తిరుపతిలో ప్రాంతీయ సదస్సులు నిర్వహించనున్నట్లు చీఫ్ సెక్రటరీ తెలిపారు. అక్టోబర్ 26న తిరుపతిలో ప్రాంతీయ సదస్సు జరగనుందని తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి పెట్టుబడుల కేంద్రంగా అభివృద్ధి చేయడం, పారిశ్రామిక ప్రగతిని వేగవంతం చేయడం, అధిక సంఖ్యలో ఎంఓయూలు కుదుర్చుకోవడమే సదస్సు ప్రధాన లక్ష్యమని తెలిపారు. తిరుపతిలో అక్టోబర్ 26న నిర్వహించనున్న ప్రాంతీయ సదస్సును విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేపడుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ చీఫ్ సెక్రటరీకి వివరించారు.

## మహిళలు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**– పికెఎం ఉడా చైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు**

రామకుప్పం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



మహిళలు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం చెందాలని పికెఎం ఉడా చైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు పేర్కొన్నారు. బుధవారం పెద్దతాండా గ్రామంలో పొదుపు ప్రత్యేక ముచ్చట కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మహిళలకు అందు తున్న రుణాలు, సంక్షేమ పథకాల గురించి ఆరా తీశారు. మహిళలు స్వయం ఉపాధి దిశగా ఎదగాలని సూచించారు. మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు.నేతలు మునస్వామి, పత్ర నారాయణ, కన్నన్, నాగభూషణం, జేయి, మునీంద్ర నాయక్, ద్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## తెదేపా సీనియర్ నేత మృతి.. నేతల నివాళులు

రామకుప్పం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



మండలంలోని సింగసము ద్రం గ్రామంకు చెందిన తెదేపా వీరాభిమాని, సీనియర్ నేత అల్లాబక్ష్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పికెఎం ఉడా చైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు స్థానిక నేతలతో కలిసి అల్లాబక్ష్ మృతదేహంకు నివాళులు అర్పించారు. అల్లాబక్ష్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమం లో నేతలు పత్రనారాయణ, కామరాజునాయక్, కన్నన్, గుర్రప్ప, నాగభూషణం,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి.

**విద్యార్థులకు మత్తు దుష్పరిణామాలపై అవగాహన.**

చిట్వేలి, సెప్టెంబర్ 9,ప్రభాతవార్త:



స్థానిక ఉన్నత పాఠశాలలో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు గంజాయి, మాదకద్రవ్యాల దుష్పరిణా మాలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ ఎస్. వినోద్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ శివప్రసాద్ గౌడ్ విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే ఆరోగ్య, మానసిక సమస్యలను వివరించారు. మాదకద్రవ్యాల వినియోగం విద్య, ఆరోగ్యం, కుటుంబ జీవితం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ వినోద్ కుమార్ సూచించారు. గంజాయి విక్రయాలు, సరఫరా లేదా వినియోగంపై సమాచారం ఉంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చారిసోఫియా, ఎన్‌సీసీ ఉపాధ్యాయులు పసుపుల రాజశేఖర్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిమజ్జన ప్రాంతాలను పరిశీలించిన డీఎస్పీ.

చిట్వేలి, సెప్టెంబర్ 09,ప్రభాత వార్త:

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాసరావు బుధవారం కోడూరు రూరల్ సీఐ డి. శ్రీనివాసులతో కలిసి ఓబులవారిపల్లి మండలంలోని మంగంపేట చెరువు, చిట్వేలి మండలంలోని ఎల్లంరాజు చెరువు వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, భక్తుల రాకపోకలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. భక్తులు పోలీసుల సూచనలు పాటిస్తూ ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించుకోవాలని డీఎస్పీ శ్రీనివాసరావు కోరారు.కార్యక్రమంలో ఓబులవారిపల్లి ఎస్ఐ సుజన్ కుమార్, చిట్వేలి ఎస్ఐ ఎస్. వినోద్ కుమార్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈశ్వర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ముక్కా రూపానంద రెడ్డి

రైల్వేకోడూరు రూరల్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలోని ఎస్ ఉప్పరపల్లి కి చెందిన బొట్ల ఈశ్వర్ రెడ్డి ఆకస్మికంగా మృతి చెందిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి బుధవారం సాయంత్రం ఎస్ ఉప్పరపల్లి లోని బొట్ల ఈశ్వర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోట్ల కుటుంబానికి అండగా ఉంటామని ఏ సమస్య వచ్చినా తనకు తెలియజేయాలని అన్ని విధాల ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రామరాజు, తిరుపతి శేఖర్, సుబ్బరామిరెడ్డి, సుదర్శన్ రాజు మరియు పలువురు టిడిపికి చెందిన కార్యకర్తల పాల్గొన్నారు.

## డీకేటి భూములు మార్పులపై విచారణ

**అమరేశ్వరి చేసిన అవకతవకలపై విచారణ**

పెనగలూరు సెప్టెంబర్ 9 ప్రభాత వార్త



తిరుపతి జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గం పెనగలూరు మండ లంలో గతం లో ఇంచార్జీ తహసీల్దార్ గ పని చేసిన దుద్దెల అమరే శ్వరి మార్చిన డీకేటి భూముల మార్పులపై ఈది. శివ కుమార్ తిరుపతి జిల్లా కలెక్టర్ కు చేసిన పిర్యాదు పై జీఎన్ ఎస్ ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భరత్ నాయక్ విచారణ చేసారు. బుధవారం పెనగలూరు తహసీల్దార్ కార్యాలయంలో జీఎన్ ఎస్ ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పలు రికార్డులు పరిశీలించారు. రికార్డులు గోల్ మాల్, డీకేటి భూములు మార్పులపై అర్జీ దారుడి నుంచి స్టేట్మెంట్ తీసుకున్నారు. అసైండ్ భూములు బాధలాయింపు నిషేధ చట్టం 1977 ఉల్లంఘించి డీకేటి భూములు వారసులకు కాకుండా కొనుగోలు చేసిన వారికి మార్పులు చేసినట్లు అర్జీ దారుడు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కి చెప్పారు. చట్టాన్ని ఉల్లంఘించి డీకేటి భూముల క్రయ విక్రయాలను అప్పటి ఇంచార్జీ తహసీల్దార్ దుద్దెల అమరేశ్వరి ప్రోత్సహించి పెద్ద ఎత్తున ఆర్థిక లావాదేవీలు జరిగిపినట్లు అర్జీదారుడు ఆరోపించారు. పూర్తి నివేదిక జిల్లా కలెక్టర్ కు అందచేస్తామని జీఎన్ ఎస్ ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తెలిపారు.

## న్యాయం పట్ల నమ్మకమే గెలిచింది

రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త




రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్యాయానికి అరెస్టై ఈరోజుటికి మూడు సంవత్స రాలు పూర్తయిందని ఈ సందర్భంగా రైల్వే కోడూ రు మండలం లోని రాఘవ రాజాపురం టిడిపి కార్యాలయం నందు నిజం గెలిచింది అనే కార్యక్రమాన్ని బుధవారం రాత్రి ముక్కా రూపానంద రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ముక్కారూపా నంద రెడ్డి మాట్లాడుతూ నీతి నిజాయితీగా పనిచేసిన 14 సంవత్సరాల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును నిష్కారణంగా అప్పటి ప్రభుత్వం అరెస్టు చేసిన విషయం విధితమే. ఈ సందర్భంలో రైల్వే కోడూరు మండలంలో టిడిపి శ్రేణులకు నిజం గెలిచింది కార్యక్రమాన్ని కొవ్వొత్తులతో కార్యాలయం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు చెందిన టిడిపి శ్రేణులు భారీగా పాల్గొన్నారు. ఎప్పటికైనా నిలకడగానే నిజం తెలుస్తుందని అందుకు నిదర్శనమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిజాయితీకి ప్రతిరూపంగా రాష్ట్ర ప్రజలు ఆయనను మరో మారు ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వం ప్రజల దగ్గర చివాట్లు తిని ప్రతిపక్ష హోదా కూడా కోల్పోయిందని ఎప్పటికైనా నిజాయితీగా నిజమే గెలుస్తుందని రూపానంద రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ముక్కా సాయి వికాస్ రెడ్డి, సూరపు రాజు పల్లె మాజీ సర్పంచ్ సూరపరాజు సుబ్బరాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవికుమార్ రాజు, డీకే ఆర్, రాఘవ రాజపురం శివారెడ్డి, ఆకేపాటి సుకుమార్ రెడ్డి, చినరాజుపోడు సుంకేసుల రెడ్డి బాబు, మైనారిటీ నాయకు రాలు ముంతాజ్ మెహతాజ్ బేగం, పఠాన్ మోలా, శేఖర్ రాజు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులకు దరఖాస్తులు

పెనుమూరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:

మండలంలో ఖాళీగా వున్న అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులకు అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కళ్యాణి ఓ ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలో 3 అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులు ఖాళీగా వున్నాయని, ఈ పోస్టులకు 20వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని, ఈ పోస్టులకు స్థానికంగా వున్న మహిళలు అర్హులని, అభ్యర్థులు ఇంటర్మీడియేట్ పాస్ అయి వుండాలని, అభ్యర్థులు 18–35 సంవత్సరాల వయసు కలిగి వుండాలని ఆమె తెలిపారు.

## అపోలో వైద్యుల అరుదైన విజయం

**– చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెయిన్ ట్యూమర్ ఆపరేషన్ విజయవంతం**

చిత్తూరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:



వరుస ఫిట్స్‌తో ప్రాణాపాయ పరిస్థితిని ఎదుర్కొంటున్న ఓ యువకుడికి చిత్తూరు అపోలో జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వైద్యులు కొత్త జీవితం ప్రసాదించారు. పూతలపట్టు మండలం వడ్డిపల్లి గ్రామంకు చెందిన ఆర్కె బాలరాజు(30)కు మెదడు లోతైన భాగంలో ఏర్పడిన క్లిష్టమైన గ్లైయోమ ట్యూమర్‌ను విజయవంతంగా తొలగించారు. చిత్తూరులో ఇంతటి క్లిష్టమైన బ్రెయిన్ ట్యూమర్ శస్త్ర చికిత్స నిర్వహించడం ఇదే తొలిసారి అని వైద్యులు తెలిపారు. బాలరాజు మేస్త్రీగా పని చేస్తూ జీవనం సాగించేవాడు. ఆగస్టు 25న వరుసగా 15 సార్లు ఫిట్స్ రావడంతో కుటుంబ సభ్యులు భయాందోళనకు గురై అతడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు వెంటనే స్కానింగ్ నిర్వహించగా మెదడు అత్యంత సున్నితమైన ఎలక్వెంట్ ఏరియాలో ట్యూమర్ వున్నట్లు గుర్తించారు. పరిస్థితి అత్యంత క్లిష్టంగా వుండటంతో శస్త్రచికిత్స ఒక్కటే మార్గమని నిర్ణయించారు. ఎఐఎంఎస్ఆర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాయినాథ్ కె. ఆధ్వర్యంలో న్యూరోసర్జరీ నిపుణుల బృందం సుమారు నాలుగున్నర గంటల పాటు అత్యంత జాగ్రత్తగా శస్త్ర చికిత్స నిర్వహించారు. అనస్తీషియా బృందంలోని హెచ్ఓడి డాక్టర్ రాధా, డాక్టర్ శ్వేతతో పాటు జనరల్ సర్జరీ హెచ్ఓడి డాక్టర్ రామకృష్ణ, పిడియాట్రిక్ సర్జన్ డాక్టర్ కొండారెడ్డి తదితరుల పర్యవేక్షణలో ఈ క్లిష్ట శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. శస్త్రచికిత్స అనంతరంబాలరాజుపూర్తిగాకోలుకునిఆసుపత్రి నుండి బుధవారం డిశ్చార్జీ అయ్యారు.

## శ్రీకృష్ణుడి ఉత్సవ విగ్రహం ఊరేగింపు

బంగారుపాళ్యం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:



శ్రీకృష్ణుడి జన్మాష్టమి పురస్కరించుకుని గత ఐదు రోజులుగా మండల కేంద్రం బంగారుపాళ్యంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. త్రైత సిద్ధాంతం, హిందు జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు జరిగాయి. బంగారుపాళ్యం రాజా వీధిలో నడివీధిలో శ్రీకృష్ణుడి ఉత్సవ ప్రతిమను వుంచి ప్రతి రోజు పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా బుధవారం శ్రీకృష్ణుడి ఉత్సవ విగ్రహంను పురవీధుల్లో మంగళవాయిద్యాల నడుమ ఊరేగించారు. అంతకు ముందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఊరేగింపు ఉత్సవానికి పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్, మండల టిడిపి అధ్యక్షులు ఎన్‌పి ధరణి, సింగిల్‌విండో ఛైర్మన్ హేమచంద్రనాయుడు, టిడిపి నాయకులు రాధాకృష్ణ, లోకనాథనాయుడు తదితరలు పాల్గొన్నారు. అలాగే ఈ ఉత్సవం నందు మాజీ జడ్పీ ఛైర్మన్ కుమార్‌రాజా, ఎంఇఓ నాగేశ్వరరావు, ప్రబోధ సమితి అధ్యక్షులు ధనంజయ, బాలాజీ, విమలమ్మ, మునిరత్నం, చిట్టెమ్మ, శాంతమ్మ, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## కుప్పంలో నిజం గెలిచింది కార్యక్రమం

**– దేశం నేతలచే కొవ్వొత్తుల వెలిగింపు**

కుప్పం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



తెదేపా అధిష్టానం పిలుపు మేరకు కుప్పంలో తెలుగుదేశం పార్టీ నేతలు నిజం గెలిచింది కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక పార్టీ కార్యాలయం, ఎన్టీఆర్ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులు 53 కొవ్వొత్తులను వెలిగించారు. ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడును 2023 సెప్టెంబర్ 9న అక్రమ అరెస్ట్ చేసి 53 రోజులపాటు జైలులో ఉంచారన్నారు. అప్పటి సిఎం వైఎస్ జగన్ చంద్రబాబుపై కక్షతోనే ఆధారాలు లేని కేసులో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడ్డారన్నారు. చివరకు సిఎం చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వచ్చారన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ ఆర్. చంద్రశేఖర్, కడ సభ్యుడు రాజ్‌కుమార్, టిడిపి మున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, ఏరియా ఆస్పత్రి వైస్ ఛైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్, మాజీ ఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, కౌన్సిలర్లు జిమ్‌దాము, ఎంఆర్ సురేష్, పలువురు నేతలు పాల్గొన్నారు.

## సిఎం చొరవతో గ్రామీణ రోడ్లకు మహర్దశ

**– టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్**

శాంతిపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



సిఎం చంద్రబాబునాయుడు చొరవతో గ్రామీణ రోడ్లకు మహర్దశ లభించిందని టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని వెదురుగుట్టపల్లి నుంచి శ్యామరాజపురం వరకు 30లక్షల సిసి రోడ్డు, 90లక్షలతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఏళ్ల తరబడి రోడ్డు అధ్వాన్నంగా ఉ ఒడడంతో ప్రజల సౌకర్యార్థం నూతన రోడ్లు మంజూరు చేసిన సిఎం చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, కార్మిక బోర్డు సభ్యుడు విశ్వనాథనాయుడు, నేతలు జనార్థనరెడ్డి, గిరిధర్, మణి, చంద్ర, గోపాల్, వెంకటేష్, పెద్దన్న, కృష్ణప్ప, నాగరాజు, మంజునాథ్ పాల్గొన్నారు.

## టువీలర్‌ను ఢీకొన్న లారీ .. వ్యక్తి మృతి

శాంతిపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



మండలంలోని కుప్పం – పలమనేరు జాతీయ రహదారిలో బుధవారం సాయంత్రం ఓ లారీ టువీలర్‌ను ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా.. మండలంలోని కెపి మిట్టకు చెందిన అబ్దుల్ రహమాన్ (28) తన టువీలర్‌లో రాజుపేట రోడ్డు నుంచి స్వగ్రామం వస్తుండగా కుప్పం వైపు నుంచి ఎదురుగా వచ్చిన లారీ టువీలర్‌ను ఢీకొంది. దీంతో అబ్దుల్ రహమాన్ అక్కడికక్కడే మృతి చెందాడు. రహమాన్‌కు భార్య, నలుగురు ఆడపిల్లలు కలరు. రాళ్లబూదుగూరు ఎస్సై నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తెదేపా కార్యాలయంలో నేతలచే కొవ్వొత్తుల వెలిగింపు

శాంతిపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



సిఎం చంద్రబాబునాయుడును అక్రమ అరెస్ట్ చేసి మూడేళ్లు కావడంతో బుధవారం నిజం గెలిచింది కార్యక్రమంను స్థానిక తెదేపా కార్యాలయంలో, ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈసందర్భంగా 53 కొవ్వొత్తులను వెలిగించి సిఎం చంద్రబాబు నాయకత్వం వర్థిల్లాలి అంటూ నినాదాలు చేశారు. మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివా సులు మాట్లాడుతూ 2023లో అప్పటి సిఎం వైఎస్ జగన్ కక్షసాధింపుతో చంద్రబాబుపై కేసులు పెట్టించి అక్రమ అరెస్ట్ చేయించారన్నారు. 53 రోజులపాటు జైలులో పెట్టారన్నారు. అయితే చివరకు నిజం గెలిచిందన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, కార్మిక బోర్డు సభ్యుడు విశ్వనాథనాయుడు, నేతలు ఎల్.జయరాంరెడ్డి, మణి, గిరిధర్, మురళి, గోపాల్, చంద్ర, బసవరాజు, రాజేంద్ర, కేదార్‌నాథ్, నాగరాజు, మంజునాథ్, పుష్ప,నారాయణస్వామి పాల్గొన్నారు.

## జాతీయ కరాటే పోటీల్లో మదర్‌థెరీసా విద్యార్థుల సత్తా

**– 9 స్వర్ణాలు..9 రజితాలు.. 26 కాంస్య పతకాలు – ఓవరాల్ చాంపియన్‌షిప్ కైవసం.**

పెద్దపంజాణి,సెప్టెంబర్9 ప్రభాతవార్త:




కర్నూలులో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో మదర్‌థెరీసా విద్యార్థులు సత్తాచాటారు. వివిధ విభాగాల్లో అద్భుత ప్రతిభకనబరిచి ఏకంగా 9 బంగారు పతకాలు,9 రజిత పతకాలు, 26 కాంస్య పతకాలు సాధించినట్లు పాఠశాల చైర్మన్ రవీంద్రబాబు, ప్రిన్సిపాల్ డేవిడ్ తెలిపారు. కటా, కుమతే విభాగాల్లో మదర్ థెరీసా విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన చూపి పతకాలను కొల్లగొట్టారు. రాష్ట్రానికి సంబంధించి ఓవరల్ చాంపియన్‌షిప్‌ను మదర్‌థెరీసా విద్యార్థులు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కరాటే మాస్టర్ డా॥సదాశివాను చైర్మన్,ప్రిన్సిపాల్ అభినందించారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## గురుకుల పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ ఆకస్మిక తనిఖీ

పూతలపట్టు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



మండలంలో చిటి పీరాల పంచాయతీ పరిధిలో ఉన్న గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ స్పెషల్ ఆఫీసర్ ప్రమోద్ మళ్లీ బుధవారం సాయంత్రం 4.30 గంటలకు ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా పాఠశాలలోని కిచెన్, వంట సామగ్రి, తరగతి గదులు, విద్యార్థుల వసతి గదులు, బాత్రూంలను ఆమె పరిశీలించారు. కిచెన్‌లో పరిశుభ్రత, ఆహార తయారీ విధానం, తాగునీటి కుళాయిల పరిస్థితిని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి చదువు, భోజనం, వసతి, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాత్రూంలు, ఇతర పరిసర ప్రాంతాలను పరిశీలిస్తూ పరిశుభ్రతను నిరంతరం పాటించాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాఠశాలలో మెరుగైన వాతావరణం కల్పించేందుకు అధికారులు, సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని స్పెషల్ ఆఫీసర్ ప్రమోద్ మళ్లీ సూచించారు. ఆకస్మిక తనిఖీల ద్వారా పాఠశాల నిర్వహణలో లోపాలను గుర్తించి వెంటనే సరిదిద్దే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి కాలం చెల్లింది

**: భూమన కరుణాకరరెడ్డి**

పలమనేరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:



కూటమి ప్రభుత్వానికి కాలం చెల్లిందని ఎల్లకాలం అధికారంలో ఉండదని ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసిపి అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక వైసిపి కార్యాలయంలో పలమనేరు నియోజకవర్గం స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి నాయకులు ప్రభుత్వంలో పాతుకు పోయినట్లు జీవితమంతా రాజ్య మేలుతున్నట్లు కలలు గంటున్నారని ఇది వారి భ్రమ మాత్రమేనని హెచ్చరించారు. అక్రమాలతో ఓటర్లను మోసగించి అధికారంలోకి వచ్చిన రెండేళ్ళలోనే బండారం బట్టబయలైందని వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని ఆరోపించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి నాయకులు ఏక గ్రీవాలతో మోసం చేయడానికి కుయుక్తులు పన్నుతున్నారని భౌతిక దాడులతో వైసిపి కార్యకర్తలను భయభ్రాంతులను చేస్తున్నారని తెలిపారు. వైసిపి ఒంటరిగా పోటీ చేసి సత్తా చూపించి విజయకేతనం ఎగురవేయాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో హింస ప్రధానమైతే వైసిపి ప్రభుత్వంలో అహింస అమలు చేశామన్నారు. అధికారం శాశ్వతం కాదని రౌడీయిజంతో కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించారు. కూటమి నాయకుల బెదిరింపులకు ఎవరూ భయపడవద్దని రాబోయేది వైసిపి ప్రభుత్వమేనని భరోసా ఇచ్చారు. రాబోవు మున్సిపల్, సర్పంచ్, జడ్పీటిసి, సర్పంచ్ ఎన్నికల్లో వైసిపి విజయకేతనం ఎగరవేయాలని ప్రతి కార్యకర్త సైనికుల వలె పోరాడి సత్తా చాటాలని సూచించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, రాష్ట్ర కార ్యదర్శి మొగసాల క్రిష్ణమూర్తి, బైరెడ్డిపల్లె ఎంపిపి మొగసాల రెడ్డెప్ప, నాయకులు హేమంత్‌కుమార్‌రెడ్డి, బాలాజీనాయుడు, చెంగారెడ్డి, కేశవులు, కెఎం నాగరాజు, శ్యామ్, కమాల్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## కారు డ్రైవరుకు ఏడాది జైలు

చిత్తూరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:



అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా కారు నడిపి ఒకరి మృతికి కారణమైన కారు డ్రైవర్ సుబ్రమణ్యారావుకు ఒక ఏడాది జైలు శిక్షతో పాటు రూ.13 వేలు జరిమానా విధిస్తూ బుధవారం 3వ ఎడిఎంఎం కోర్టు తీర్పు వెలువరించింది. 2023 నవంబర్ 3వ తేదీ సాయంత్రం 6 గంటలకు చిత్తూరు నగర పరిధిలోని చెన్నై–బెంగళూరు జాతీయ రహదారిలో మారుతి సుజుకి షోరూమ్ ఎదుట మారుతి కారు ఒక ఆటోను ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న బి.రఘు మృతి చెందగా ఆటోడ్రైవర్ ఉదయ్‌కుమార్‌తో పాటు ఇతర ప్రయాణీకులు గాయపడ్డారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ట్రాఫిక్ పోలీసులు నిందితుడు కెఆర్ సుబ్రమణ్యారావును అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచారు. ఈ కేసు పూర్వపరాలను పరిశీలించిన సాక్ష్యాధారాలను విచారించిన 3వ ఎడిఎంఎం కోర్టు బుధవారం నిందితుడు కెఆర్ సుబ్రమణ్యారావుపై నేరం రుజువైనట్లు నిర్ధారించి ఒక ఏడాది జైలు శిక్ష విధించడంతో పాటు 13 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ నరసింహరాజు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను కట్టడి చేయడానికి ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించి వాహనాలను జాగ్రత్తగా, అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా నడపాలని విజ్ఞప్తి చేశారు.

## నవోదయ పరీక్షల గోడ పత్రికను ఆవిష్కరించిన కలెక్టర్

చిత్తూరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:

మదనపల్లి జిల్లా వలసపల్లి పిఎం జవహర్ నవోదయ విద్యాలయలో 9, 11 తరగతుల్లో చేరడానికి 10 ఏప్రిల్ 2027న ఆన్‌లైన్‌లో ప్రవేశ పరీక్ష జరుగనుందని, ఈ పరీక్షకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి సెప్టెంబర్ 30వ తేదీ చివరి తేదీ కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ నవోదయ ఆన్‌లైన్ పరీక్షలకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. పరీక్షకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 2026–27 విద్యాసంవత్సరంలో ఆయా జిల్లాల్లోని ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 8, 10 తరగతులు చదువుతూ వుండాలని తెలిపారు. అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉచిత విద్యను పొందాలని కలెక్టర్ కోరారు.

## మొబైల్ ఫోన్లకు దూరంగా విద్యార్థులు

**– జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి భారతి**

చిత్తూరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:



విద్యార్థులను మొబైల్‌ఫోన్లకు దూరంగా వుంచాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి భారతి అన్నారు. చిత్తూరు నగర శివారులోని ప్రకాశం విద్యాలయ పాఠశాలలో బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈసదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భారతి మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్లను ఉపయోగించే సమయంలో ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ ఉపయోగించే సమయంలో జాగ్రత్తగా వుండాలన్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం అయిన వ్యక్తులను నమ్మి మోసపోరాదన్నారు. విద్యార్థులు సమయంను సద్వినియోగం చేసుకుంటూ క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను అలవరచుకోవాలన్నారు. యువత మత్తు పదర్థాలు, చెడు అలవాట్ల బారిన పడకుండా జాగ్రత్తగా వుండాలన్నారు. అలాగే సైబర్ భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి వుండాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరు ప్రకృతి వనరులను సంరక్షించాలని, బాల్య వివాహాక నిరోధక చట్టం, ఉచిత న్యాయ సహాయం తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సదస్సులో డిసిపిఓ సుబ్రమణ్యం, పాఠశాల కరెస్పాండెంట్ టిఎస్ సందీప్, హెచ్ఎం సిరాజ్‌భాషా తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పోషణ మాసం పోస్టర్ ఆవిష్కరణ

చిత్తూరుహెల్త్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:




9వ జాతీయ పోషణ మాసం పోస్టర్‌ను బుధవారం జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. జిల్లాలో జాతీయ పోషణ మాసం కార్యక్రమాలు సెప్టెంబర్ 9వ తేదీ నుండి అక్టోబర్ 8వ తేది వరకు జరుగనున్నాయి. 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోషకాహారం, ఆరోగ్యం, తల్లి–శిశు సంరక్షణ, చిన్నారుల ఎదుగుదల, పోషకాహారలోపం నివారణ వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఇన్‌ఛార్జీ పిడి శ్యామ సుగుణ, జిల్లా మిషన్ కో–అర్డినేటర్ నిర్మల, పోషణ్ అభియాన్ సిబ్బంది, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

స్విమ్స్ కార్డియాలజీ విభాగం ఆధ్వర్యంలో

# పేద రోగికి అరుదైన సిఆర్‌టి - డి పరికరం అమరిక

– స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టర్ గుడారు జగదీష్ వెల్లడి



తిరుపతి హెల్త్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

గుండె వైఫల్యంతో గత మూడు నెల లుగా బాధపడుతున్న 50 సంవత్స రాల కాకినాడ జిల్లా, కిర్లంపూడికి మండలానికి చెందిన బి. వెంకట సూరి బాబు గారు మందులతో చికిత్స పొందుతున్నప్పటికీ ఆరోగ్యం లో ఆశించినంత మెరుగుదల కనిపించలేదు. వైద్యుల సూచన మేరకు సిఆర్‌టి - డి అమర్చాల్సిన అవసరం ఏర్పడింది. అయితే, ఈ చికిత్సకు అయ్యే అధిక వ్యయం కారణంగా రోగి పలు ఆసుపత్రులను సంప్రదించినప్పటికీ ఆర్థిక ఇబ్బందుల వల్ల చికిత్స పొందలేకపోయారు. తదుపరి శ్రీ వేంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, తిరుపతి కార్డియాలజీ విభాగాన్ని సంప్రదించగా, వైద్యుల కృషితో హై ఎండ్ థెరపీ స్కీమ్ (ప్రాణదానం) పథకం ద్వారా రూ.5 లక్షల ఆర్థిక సహాయం మంజూరైంది. మిగిలిన మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సమకూర్చి 28.08.2026న విజయవంతంగా సిఆర్‌టి - డి పరికరాన్ని అమర్చారు. శస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉండగా, ప్రస్తుతం కోలుకుంటున్నారు. ఆర్థికంగా వెనుకబడిన రోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అత్యాధునిక గుండె చికిత్సలను అందుబాటులోకి తీసుకురావడంలో స్విమ్స్ కార్డియాలజీ విభాగం నిరంతరం కృషి చేస్తోంది. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అత్యున్నత వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావడం, ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న వారికి అవసరమైన చికిత్స అందించడం, వైద్య ఖర్చుల కారణంగా పేద కుటుంబాలు అప్పులపాలు కాకుండా ఆదుకోవడం వంటి లక్ష్యాలతో ఈ పథకం వేలాది కుటుంబాలకు భరోసాగా నిలుస్తోందన్నారు. శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్ ద్వారా మరింత మంది పేద, నిరుపేద రోగులకు ప్రాణరక్షక వైద్య సేవలను విస్తరించేందుకు భక్తులు, దాతలు, పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు మరియు సేవాభావం కలిగిన వారు విరివిగా విరాళాలు అందించి ఈ మహాయజ్ఞంలో భాగస్వాములు కావాలని డా. గుడారు జగదీష్ పిలుపునిచ్చారు. ఒక విరాళం ఒక చికిత్సకు తోడ్పడవచ్చు ఒక చికిత్స ఒక ప్రాణాన్ని కాపాడవచ్చు; కాపాడిన ఆ ఒక్క ప్రాణం ఒక కుటుంబ భవిష్యత్తునే నిలబెట్టవచ్చు" అని ఆయన పేర్కొన్నారు. పేదవాడి ప్రాణానికి ఆర్థిక స్థోమత అడ్డుకాకూడదు - శ్రీవారి ఆశీస్సులతో ప్రతి అర్హుడైన నిరుపేద రోగికి అత్యున్నత వైద్యం అందించడమే మా సంకల్పం. పేషంట్ వెంకట సూరిబాబు మాట్లాడుతూ నేను ప్రైవేట్ హాస్పిటల్లో చూపించిన కానీ నాకు ఆర్థిక స్థోమత లేని కారణంగా స్విమ్స్‌కి రావడం జరిగిందని, నాకు ఆపరేషన్ చేసి నాకు ప్రాణ భిక్ష పెట్టిన స్విమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ జగదీష్ గారికి టీటీడీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ నాయుడుకి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ కార్యక్రమంలో కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ వనజాక్షమ్మ, కార్డియాలజీ వైద్యులు డాక్టర్ శ్రీరామ్, డాక్టర్ వరుణ్, డాక్టర్ వహీద్, డాక్టర్ రోహిత్, డాక్టర్ అనిల్, డాక్టర్ ఫర్దీబలు పాల్గొన్నారు.

## నూతన వెటర్నరీ వర్సిటీ వీసీకి ఘన సన్మానం



తిరుపతి విద్య సెప్టెంబర్ 9 ప్రభాత వార్త

శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య వైకుంఠరావును ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు డా. ఉప్పర నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వీసీ చాంబర్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో దుశ్శాలువా కప్పి, గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా డా. ఉప్పర నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆచార్య వైకుంఠరావుకు పరిపాలన, కమ్యూనికేషన్ నైపుణ్యాలతో పాటు సమస్యల పరిష్కారంలో మంచి అనుభవం ఉందని కొనియాడారు. విశ్వవిద్యాలయంలోని పశువైద్య విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది ఆయన సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆచార్యవైకుంఠరావు ను ఉపకులపతిగా నియమించిన రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విశ్వవిద్యాలయ అభివృద్ధితో పాటు విద్యార్థుల సంక్షేమానికి నూతన వీసీ మరింత కృషి చేస్తారనే ఆశాభా వాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యక్షుడు డాన్ ఏజ్రా, పవన్, వెంకట్ యాదవ్, జై భారత్ నేషనల్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు భార్గవ్ సాయి, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## తుమ్మలగుంటలో బ్రహ్మోత్సవాలకు సన్నాహాలు

తిరుపతిరూరల్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:

తుమ్మలగుంట శ్రీకల్యాణ వేంకటేశ్వ రస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని సర్వాంగ సుంద రంగా ముస్తాబవుతోంది. ప్రధాన ఆలయం ప్రత్యేకణగా తీర్చిదిద్దు తుండగా.. లోపల-బయట ఏర్పాట్లు చురుగ్గా కొనసాగుతున్నాయి. ఆల య వ్యవస్థాపకుడు చెవిరెడ్డి భాస్క ర్‌రెడ్డి కుటుంబ సభ్యులు ఏర్పాటు పనులను పర్యవేక్షిస్తున్నారు. గర్భాలయం శుద్ధి పూర్తి కాగా, పరివార దేవతా మూర్తుల ఆలయాలు పరిశుభ్రం చేశారు. వాహనాలు, పుష్కరణి శుభ్రపరిచి, క్యూలైన్లు,, పందిళ్లు, రంగవల్లుతో అలంకరణ పనులు చేస్తున్నారు. దేశ, విదేశాల నుంచి తెప్పించిన పుష్పాలతో ఆలయాన్ని అందంగా అలంకరిస్తున్నారు. వాహన సేవల మార్గాల్లో విద్యుత్ దీపాలంకరణ వేగంగా జరుగుతోంది. గ్రామ ప్రవేశ ద్వారం నుంచి ఉప్పరపల్లి క్రాస్ వరకు లైటింగ్ ఏర్పాట్లు చేపట్టారు. దశావతారాల విద్యుత్ కటౌట్లు ప్రత్యేకఆకర్షణగానిలవనున్నాయి. రెండురోజుల్లోఅన్నిపనులుపూర్తయి, భక్తులను కనువిందు చేయనున్నాయి

## ఘనంగా ముగిసిన శ్రీ కట్ట పుట్టాలమ్మ జాతర మహోత్సవం...







రేణిగుంట సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

రేణిగుంట మండలం కరకంబాడి శ్రీ కట్ట పుట్టాలమ్మ తల్లి జాతర బుధవారం అంగరంగ వైభవంగా ముగిసింది. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మ తల్లిని దర్శించుకున్నారు. శ్రీకాళహస్తి గుడి చైర్మన్ కొట్టేసాయి అమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. జాతర నిర్వాహకులు ఆలయ కమిటీ చైర్మన్ పాడి రాజేంద్ర, టిడిపి సీనియర్ నాయకులు ప్రముఖులు కే వి చలం, బుజ్జి నాయుడు తదితరులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనానంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. దాదాపు పదివేల మందికి అన్నసంతర్పణ జరిగింది. ఈ సందర్భంగా పాడి రాజేంద్ర మాట్లాడుతూ అమ్మవారి ఆశీర్వాద బలంతో, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సహాయ సహకారాలతో వచ్చే సంవత్సరం జాతర ఇంకా వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. జాతరకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తెల్లవారుజామున ఆలయ వంశపార్యంపర్య ధర్మకర్త రామచంద్రయ్య, వాసు ఇంటి నుండి నాగ హారతి ఊరేగింపుగా కట్ట పుట్టాలమ్మ దేవస్థానానికి చేరుకుంది.

## బ్లాక్ మార్కెట్, దళారీ దోపిడీని అరికట్టి ధరల భారాన్ని తగ్గించాలి

వరదయ్యపాలెం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త




రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు వరదయ్య పాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమం చేయడం నిర్వహించారు. ఈ సంద ర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సత్యవడు నియోజకవర్గ కమిటీ కార్యదర్శి ఆమ్బాకం చిన్ని రాజు మాట్లాడుతూ ఆకాశాన్నంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో పేదలు, కార్మికులు, రైతులు, ఉద్యోగులు, చిరు వ్యాపారులు, మధ్యతరగతి కుటుంబాల బతుకులు భారంగా మారాయని, ఒకవైపు ప్రజల ఆదాయాలు ఆశించిన స్థాయిలో పెరగకపోగా, మరోవైపు రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు కుటుంబ బడ్జెట్లను ఛిద్రం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూరగాయలు కొనలేని పరిస్థితి, పప్పు వండాలంటే ఆలోచించాల్సిన పరిస్థితి, వంటనూనె వినియోగించాలంటే జేబు చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, సామాన్యుడి వంటిల్లు నేడు అగ్నిగుండంగా మారిందని చిన్ని రాజ్ పేర్కొన్నారు. 2014తో పోలిస్తే నేడు నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగినట్లు కేంద్ర ప్రభుత్వ అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయని చిన్ని రాజ్ తెలిపారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కడం లేదని, అదే పంట మార్కెట్‌కు వచ్చేసరికి వినియోగదారుడు మాత్రం అధిక ధర చెల్లించాల్సి వస్తోందని అన్నారు. రైతు దగ్గర తక్కువ ధర, వినియోగదారుడి దగ్గర అధిక ధర ఉండగా, మధ్యలో దళారీ వ్యవస్థ భారీగా లాభపడుతోందని విమర్శించారు. రైతు నుంచి వినియోగదారుడి వరకు కొనసాగుతున్న ఈ దోపిడీ గొలుసును తెంచాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నార. నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని, బ్లాక్‌మార్కెట్, అక్రమ నిల్వలు, కృత్రిమ కొరతను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రమంగా నిల్వలు చేస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, మార్కెట్‌పై సమర్థవంతమైన పర్యవేక్షణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దొడ్డి సిద్దులయ్య, పొన్నేరి బాల గురునాథం, ధనుంజయ శెట్టి, ఏఐటీయూసీ నాయకులు చంద్ర, ఖాతారి తరుణ్ కుమార్, నాపా కృష్ణమూర్తి, ఏఐవైఎఫ్ నాయకులు నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ అంగన్‌వాడీ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ

చిన్నారుల పోషణ, పౌష్టికాహారం, వేడి భోజనంపై అవగాహన



తిరుపతి విద్య, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

తిరుపతి మహిళా ప్రాంగణంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులకు చిన్నారుల పోషణ, పౌష్టికాహారం, వేడి భోజనంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. ఈ శిక్షణ కార్యక్రమం సెప్టెంబర్ 9 నుంచి 12వ తేదీ వరకు కొనసాగనుంది. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్, టాటా ట్రస్ట్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు అందించే పౌష్టికాహారం నాణ్యత, ఆహారపు అలవాట్లు, పిల్లల ఆరోగ్యానికి అవసరమైన పోషక విలువలపై శిక్షణలో అవగాహన కల్పిస్తున్నారు. అలాగే చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందించే పౌష్టికాహారం ప్రాధాన్యత, ఇంటికి అందించే ఆహార పదార్థాల వినియోగం, కేంద్రాల్లో తయారు చేసే వేడి భోజనం నాణ్యత తదితర అంశాలను వివరించారు. ఆహారాన్ని పరిశుభ్రంగా, నాణ్యతతో తయారు చేసి అందించాల్సిన బాధ్యతపై అంగన్‌వాడీ సిబ్బందికి సూచనలు చేశారు. శిక్షణలో భాగంగా వివిధ సమూహ కార్యక్రమాలను నిర్వహించి, కార్యకర్తలు, సహాయకులు చురుకుగా పాల్గొనేలా చేశారు. పౌష్టికాహార కార్యక్రమాల అమలులో ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ వసంత భాయ్, ఐసీడీఎస్ నోడల్ అధికారి, ఆర్ఏఎస్ఎస్ తిరుపతి సీడీపీఓ సుధారాణి, జిల్లా మేనేజర్ ఫర్జానా, విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్, టాటా ట్రస్ట్ సహకారంతో పనిచేస్తున్న కేఎస్. సుబ్రహ్మణ్యం, మహిళా ప్రాంగణం డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు. చిన్నారులకు మెరుగైన పౌష్టికాహారం అందించడంతో పాటు, వారి ఆరోగ్యం , ఎదుగుదలకు అవసరమైన పోషకాహారంపై అంగన్‌వాడీ సిబ్బందికి మరింత అవగాహన కల్పించడమే ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

# తిరుపతి డివిజన్

## గాంధీపురంలో టిడిపి కార్యాలయం ప్రారంభం

– స్థానిక సమరానికి సై అంటున్న పార్టీ కేడర్

తిరుపతిరూరల్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:



ప్రజల ఆశయాలకు ప్రతి రూపం టిడిపి...గ్రామాల్లో అభివృద్ధి, సంక్షే మం చేరాలంటే కార్యకర్తల ఐక్యతే బలమైన ఆయుధమని మండల టిడిపి అధ్యక్షుడు ఎ.ఈశ్వరరెడ్డి అ న్నారు. బుధవారం తిరుపతిరూరల్ మండలం గాంధీపురం గ్రామ పంచా యతీలో తెలుగుదేశం పార్టీ కార్యా లయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రతి బూత్ స్థాయిలో పార్టీ బలపడితే విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నాయకులు వ్యక్తిగత విభేదాలు పక్కనబెట్టి పార్టీ లక్ష్యాల సాధన కోసం కట్టుబడి పని చేయాలని సూచించారు. గాంధీపురం టిడిపి అధ్యక్షుడు ధన రాయల్ (ధనంజయ రాయల్) మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అనేది కేవలం రాజకీయ పార్టీ మాత్రమే కాదని, అది ఒక ఉద్యమం, ఒక సిద్ధాంతమని...ఆ సిద్ధాంతాలను తూచా తప్పకుండా అమలు చేయాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి పార్టీని పటిష్టం చేయడం మా లక్ష్యం అని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు టిడిపికి మరోక మలుపు కావాలని ప్రతి కార్యకర్త సైన్నికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. టిడిపి నాయకులు ఎలికా ధనంజయులు, కలకడ క్రిష్ణయ్య, కె.హేమలత, పురంధర్‌నాయుడు, చల్లా శ్రీనివాసులు, రమప్రియ, చందు, సాగర్‌కుమార్, నరసింహులు నాయుడు, ఓంశక్తి గంగాధరం, పత్తి మునికృష్ణ, చల్లా శంకర్, హేమాద్రి నాయుడు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్కుల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలి: కమిషనర్

తిరుపతి కార్పొరేషన్, సెప్టెంబర్ 09 ప్రభాతవార్త:



నగరపాలక సంస్థ పరిధిలోని పార్కు లను శుభ్రంగా ఉంచి, మౌలిక వస తులు కల్పించాలని కమిషనర్ ఎం. జయకృష్ణ అధికారులను ఆదేశిం చారు. నగరంలోని వైకుంఠపురం పార్క్, రాజన్న పార్క్, పద్మావతి పార్కులను నగరపాలక సంస్థ కమి షనర్ బుధవారం పరిశీలిం చారు. వైకుంఠపురం పార్కులో తాగునీటి సౌకర్యం కల్పించాలని, పార్కును పరిశుభ్రంగా ఉంచడంతో పాటు బాత్రూంలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. రాజన్న పార్కులో లైటింగ్ స్తంభాలకు వైర్లు వేలాడుతున్న విషయాన్ని గుర్తించి వెంటనే సరిచేయాలని, పిల్లలు ఆడుకునే పరికరాలు పాడై ఉంటే మరమ్మతులు చేయాలని సూచించారు. కలుపు మొక్కలను తొలగించాలని ఆదేశించారు. అనంతరం పద్మావతి పార్కులో ఓ చిన్నారిని సరదాగా పలకరించిన కమిషనర్.. "నువ్వే కమిషనర్ అయితే ఈ పార్కులో ఏమేమి చేస్తావు?" అని అడిగారు. అందుకు చిన్నారి పిల్లలు ఆడుకునే ఆట వస్తువులు ఏర్పాటు చేస్తానని చెప్పడంతో కమిషనర్ చిరునవ్వుతో స్పందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆరణి సంధ్య, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, డీఈలు మహేష్, మధు, వెంకట ప్రసాద్, శానిటరీ సూపర్వైజర్ చెంచయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ఐరాల లోకేష్ రెడ్డిని అరెస్టు చేయాలి

– సమతా సైనిక్ దళ్ ప్రధాన కార్యదర్శి గండికోట సుబ్రమణ్యం

తిరుపతి హెల్త్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త




కాంగ్రెస్ పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ ఐరాల లోకేష్ రెడ్డి సమతా సైనిక్ దళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గండికోట సుబ్రహ్మణ్యం పై తప్పుడు ప్రచారం చేస్తూ, మెగా కంపెనీ నుండి 40 లక్షలు రూపాయలు తీసుకున్నాడని, తన అనుచరులకు ఫోన్లో తప్పుడు సమాచారం చేరవేస్తున్నాడని సమతా సైనిక్ దళ్ ప్రధాన కార్యదర్శి గండికోట సుబ్రహ్మణ్యం ఆరోపించారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ విషయం పై ఐరాల లోకేష్ రెడ్డిని ప్రశ్నించగా ఒక్కసారిగా కోపంతో తనపై చేయి చేసుకుని, పిడుగులు గుద్దారని, ఎస్వి యూనివర్సిటీ పోలీస్ స్టేషనుకు వెళ్లి కేసు పెట్టడం జరిగిందని పేర్కొన్నారు. తనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, మర్డర్ కేసు నమోదు చేసినా ఇంత వరకు అతనిని అరెస్టు చేయలేదన్నారు. అతని వల్ల తనకు ప్రాణహాని ఉందని, వెంటనే ఐరాల లోకేష్ రెడ్డిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సమతా సైనిక్ దళ్ తిరుపతి నగర కార్యదర్శి నాగార్జున, నాగేంద్ర పాల్గొన్నారు.

## విద్యార్థినులకు డ్రోన్ నిర్వహణపై శిక్షణ

మూడు రోజుల శిక్షణ తరగతులు ప్రారంభం



తిరుపతి విద్య సెప్టెంబర్ 9 ప్రభాత వార్త

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థినులకు అవగాహన కల్పించేందుకు డ్రోన్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. భీమన్న తెలిపారు. 5 ఆంధ్ర గర్ల్స్ బెటాలియన్ ఆధ్వర్యంలో కళాశాలలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. భీమన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని 5 ఆంధ్ర గర్ల్స్ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ అనూజ్ వాద్వా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రోన్ సాంకేతికతపై విద్యార్థినులకు ప్రాథమిక అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్తులో ఆధునిక సాంకేతిక రంగాల్లో వారికి మరిన్ని అవకాశాలు లభించేలా చేయవచ్చని తెలిపారు. శిక్షణలో భాగంగా 5 ఆంధ్ర గర్ల్స్ బెటాలియన్‌కు చెందిన బండి లావణ్య, జి.సి.ఐ. డ్రోన్ నిర్వహణపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. డ్రోన్‌ల పనితీరు, వినియోగం, నిర్వహణకు సంబంధించిన ప్రాథమిక అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.సి.సి. విద్యార్థినులు, సిటిఓ అధికారి టీ. హేమలత, అధ్యాపకులు పాల్గొన్నారు. సెప్టెంబర్ 9 నుంచి 11వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. భీమన్న తెలిపారు.

## ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మానం

వరదయ్యపాలెం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



ఈ నెల 5న జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తిరుపతి జిల్లా డిఇఓ, కలెక్టర్‌చే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకున్న మద్దాల శశి కుమార్, యన్నం సురేష్ భగవాన్‌లను మండల విద్యాశాఖ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నాడు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాశాఖాధికారిని జి సరస్వతి మాట్లాడుతూ మన మండలం నుండి ఇద్దరు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులును అందుకోవడం అభినందనీయమని తెలిపారు. మండల విద్యాభివృద్ధికి వీరి సేవలు మరింత బాధ్యతతో పనిచేయాలని కోరారు. అనంతరం రెండవ మండల విద్యాశాఖాధికారి ఎన్ గున్నయ్య మాట్లాడుతూ వీరిద్దరూ ఉపాధ్యాయ సంఘ నాయకులుగా ఉపాధ్యాయులుకు సేవలు అందిస్తూ పాఠశాల, విద్యార్థులకు చేసిన కృషి ఫలితమే ఈ అవార్డులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ, యూటీఫ్ మండల నాయకులు పూడి శ్రీనివాసులు, వెంపల్ల చిన్నయ్య, చెంగయ్య, శ్యామ సుందర్, కొండలరావు, రుషేంద్రబాబు, రాజు, తిరుపతి నాయుడు, సుగుణ, సురేఖ, వెంకటమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపండి

ప్రతి విద్యార్థి ఉత్తీర్ణతే లక్ష్యంగా బోధన సాగాలి

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి:



తిరుపతి విద్య సెప్టెంబర్ 9 ప్రభాత వార్త

పదో తరగతి విద్యార్థుల్లో పరీక్షల భయాన్ని తొలగించి, వారిలో ఆత్మవిశ్వాసం, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయులు బోధ న సాగించాలని జిల్లా విద్యాశాఖ ధికారి కె.వి.ఎన్. కుమార్ సూచించారు. మార్చి- 2027లో జరిగే పదో తరగతి పరీక్షల్లో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా పాఠశాల స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని స్పష్టం చేశారు. తిరుపతి అర్బన్ మండలంలోని ఎస్పీజేఎన్ఎం పాఠశాలలో ఎస్ఎస్సీ మిషన్-2027లో భాగంగా పదో తరగతి బోధించే జీవశాస్త్ర ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం డీఈఓ కె.వి.ఎన్. కుమార్ సందర్శించారు. శిక్షణలో ఉపాధ్యాయులకు అందిస్తున్న అంశాలు, పరీక్షల సన్నద్ధతకు చేపడుతున్న చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ పదో తరగతి ఫలితాలను మెరుగుపరచడమే కాకుండా ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా చేయడం ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని అన్నారు. ముఖ్యంగా విద్యలో వెనుకబడిన విద్యార్థులను ముందుగానే గుర్తించి, వారి సామర్థ్యానికి అనుగుణంగా ప్రత్యేక బోధన అందించాలని సూచించారు. ప్రతి విద్యార్థిని బాధ్యతగా దత్తత తీసుకున్నట్లుగా భావించి, వారి చదువుపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని చెప్పారు. ఎస్ఎస్సీ-2027 పరీక్షా విధానం, ప్రశ్నపత్రం బ్లూప్రింట్, మార్కుల విభజన తదితర అంశాలపై ఉపాధ్యాయులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కె.వి.ఎన్. కుమార్ సూచించారు. విద్యార్థులకు పాఠ్యాంశాలను అర్థమయ్యే రీతిలో బోధించడంతో పాటు, నిరంతర అభ్యాసం, పునశ్చరణకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. స్లిప్ పరీక్షలు, నమూనా పరీక్షలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో పరీక్షల పట్ల ఉన్న భయాన్ని తొలగించి, ఆత్మవిశ్వాసాన్ని పెంచాలని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రగతిని ఎప్పటికప్పుడు విశ్లేషించి, అవసరమైన చోట అదనపు బోధన అందించాలని డీఈఓ కె.వి.ఎన్. కుమార్ ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు.

# కామిరెడ్డి దమ్ముంటే మా సవాల్ స్వీకరించు : పేరం

పెళ్లకూరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: కూటమి నాయకులపై వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ ఎన్డిసిసిబి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి చేసిన అవినీతి ఆరోపణలపై తెదేపా నాయకులు పేరం రమేష్ నాయుడు నివాసంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి సత్యనారాయణ రెడ్డి చేస్తున్న అసత్య ప్రచారాలపై మండిపడ్డారు. పేరం రమేష్ నాయుడు మాట్లాడుతూ సత్యనారాయణరెడ్డి చేస్తున్న అన్యాయాలను ప్రశ్నించి నందుకు మతి భ్రమించి మాపై పంట కాలువలు ఆక్రమించుకున్నారని, నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ గోడౌన్ నిర్మించామని, లేఅవుట్లలో ఇచ్చిన ప్లాట్లను అక్రమంగా ఆక్రమించుకున్నామంటూ మాపైన లేనిపోని ఆరోపణ చేస్తున్నారని నిజంగా మేము చట్ట వ్యతిరేకంగా ఎలాంటి ఆక్రమణలు చేసి ఉన్నట్లు నిరూపితమైతే ఆ క్షణమే వాటిని వదిలేయడానికి సిద్ధమని అదే విధంగా నీవు అక్రమంగా ఆక్రమించి మీ కుటుంబ సభ్యుల పేరు మీద రిజిస్టర్ చేయించుకున్న ఆస్తులను వదిలేయడానికి సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. నీవు అసైన్మెంట్ భూములను ఫోర్జరీ సంతకాలతో రికార్డులను తారుమారు చేసినందుకు నీపై క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. జీలపాటూరు కాలువను ఆక్రమించుకుని వైన్ షాప్ నిర్మించాడని మధునాయుడుపై చేసిన ఆరోపణలపై మండిపడుతూ జీలపాటూరుకి పంట కాలువ నేను ఆయకట్టు చైర్మన్‌గా ఉన్నప్పుడు జీలపాటూరు రైతులు నీటి ఎద్దడి కారణంగా ఇబ్బంది పడుతుండగా నేను పెళ్లకూరు రైతులతో మాట్లాడి వాళ్ళను ఒప్పించి పంట కాలువ ఏర్పాటు చేసి చెరువుకు నీళ్ల వదిలిపెట్టి ఘనత నాదని అలాంటిది మాపై అసత్య ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. పేరం. మధు నాయుడు మాట్లాడుతూ నిన్న మొన్నటి వరకు బూతులు మాట్లాడిన సత్యనారా యణరెడ్డి నేడు బూతులు మాని నీతులు మాట్లాడుతున్నాడని అది వినడానికి చాలా విడ్డూరంగా ఉందన్నారు. మా కుటుంబం పై వ్యక్తిగత దూషణలు చేస్తూ అసత్య ప్రచారాలు చేస్తున్నాడని సత్యనారాయణ రెడ్డికి దమ్ముంటే మేము ఎక్కడైనా అక్రమంగా ఆస్తులు ఆక్రమించుకుని ఉంటే నిరూపిం చాలని సవాల్ విసిరారు. అదే విధంగా చైతన్య కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు అక్రమంగా పేదల ఆస్తులను ఆక్రమించుకున్నాడని చేసిన ఆరోపణలో ఆయన సతీమణి విసిరిన సవాల్ ను స్వీకరించే దమ్ముందా అని ప్రశ్నించారు. ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు విషయంలో కోర్టు ఉత్తర్వులు ఉన్నాయంటూ విగ్రహం ఏర్పాటు చేయకూడదంటూ చెబుతున్నాడని మండలంలో ఇప్పటివరకు 18 వైయస్సార్ విగ్రహాలు ఉన్నాయని ఏ ఒక్క దానికి అనుమతులు లేవని అలా అని మేము ఎక్కడ విగ్రహ ఏర్పాటుకు ఆటంకం కలిగించలేదన్నారు. ఎన్.టి.ఆర్ విగ్రహ ఏర్పాటును అడ్డుకోవాలని ఎన్ని రకాల ప్రయత్నాలు చేసినా చిల్లకూరు గ్రామంలో త్వరలోనే విగ్రహాన్ని కచ్చితంగా ఏర్పాటు చేసి తీరుతామన్నారు.



# 12నుంచి చెరువులకు మళ్లీ కృష్ణాజలాలు : మున్సిపల్ చైర్మన్

కుప్పం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : సిఎం చంద్రబాబు నాయుడు కృషితో కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతోందని మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్ పేర్కొన్నారు. బుధవారం కుప్పం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో చైర్మన్ మాట్లాడారు. కుప్పంకు పరిశ్రమలు తేవడంతో పాటు ఆధునాతన స్టేడియం, ఆర్టీసీ బస్టాండ్, పార్కులు, రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపట్టారన్నారు. కుప్పాన్ని అగ్రగామిగా చేయాలనేది సిఎం లక్ష్యం అన్నారు. అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కమీషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పంలో 200కోట్లతో అండర్ గ్రౌండ్‌డ్రైన్ల పనులు మంజూరైనాయన్నారు. అలాగే ఇటీవలే 60కోట్లు మంజూరు కాగా ఈ నిధులతో మున్సిపల్ పరిధి గ్రామాల్లో రోడ్లు నిర్మించడం జరుగుతుందన్నారు. ఈనెల 12న కృష్ణాజలాలు మరలా కుప్పంకు వస్తాయని డికెపల్లి, వీరప్పనాయనిచెరువు, లక్ష్మీపురం చెరువులను నింపడం జరుగుతుందన్నారు. ఎల్‌నినో ప్రభావంతో 192 బోర్లలో 25 బోర్లు ఎండాయని అక్కడ ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. కుప్పంలో బిసిఎన్, ఎంఆర్‌రెడ్డి, కోర్టు రోడ్, వై జంక్షన్లు, కొత్తపేట జంక్షన్లు అభివృద్ధి చేస్తామన్నారు. మున్సిపాలిటీకి కొత్త జెసిబి కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. మున్సిపల్ పరిధిలోని ఏడుచెరువుల డీపెనింగ్ పనులు చేపడ్తామన్నారు. వైస్‌చైర్మన్ హాఫీజ్ మాట్లాడుతూ తన వార్డులో తనకు తెలియకుండానే బోర్లు వేశారని కనీస సమాచారం కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. కౌన్సిలర్లు ఇదివరకే చేపట్టిన పనులకు బిల్లులు మంజూరు చేయాలన్నారు. కౌన్సిలర్లు జిమ్‌దాము, సోమశేఖర్ మాట్లాడుతూ పట్టణంలో శునకాలు, కోతుల బెడద అధికంగా మారిందని కమీషనర్‌దృష్టికి తీసుకువచ్చారు. పట్టణంలో పబ్లిక్ టాయిలెట్లు నిర్మించాలన్నారు. దీనిపై కమీషనర్ మాట్లాడుతూ 75లక్షల సిఎస్ఆర్ నిధులతో శునకాల కేంద్రం ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు. వీధుల్లో తిరిగే కుక్కల నియంత్రణకు చర్యలు చేపడ్తామన్నారు. మున్సిపాలిటీలో పనిచేస్తున్న యాభైమందిని ఆప్కాస్ కి ఎంద నమోదు చేయాలని కౌన్సిలర్లు సూచించారు. అనంతరం అజెండాను కౌన్సిల్ తీర్మానించింది. సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.




## నూతన ధ్వజస్థంభం సంప్రోక్షణ



ఏర్పేడు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: మండలంలోని గుడిమల్లంలో వెలసిన ఆనందవల్లి సమేత పరశురామేశ్వరాలయంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ధ్వజస్థంభం సంప్రోక్షణ కార్యక్రమాలు బుధవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ఆవరణలో పూజా కార్యక్రమాలను ఇఒ మునిశేఖర్ వేదపండితులు, అర్చకులు ఏర్పాటు చేసారు. ఉదయం నుంచి ఆలయ ఆవరణలో భక్తి వాతావరణం చోటు చేసుకుంది. ఉదయం గణపతి పూజలతో ప్రారంభమైన హోమాలు పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాసన, కలశస్థాపన, లక్ష్మీగణపతి హోమం, రుద్రహోమం, నవగ్రహ హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజలు నిర్వహించిన వేదపండితులు పూర్ణాహుతి తో పూజలు ముగించారు. ఈ సందర్భంగా చైర్మెన్ గిరినాయుడుమాట్లాడుతూ ఆలయాభివృద్ధిలో భాగంగా మరో అడుగు ముందుకేశామన్నారు. ధ్వజస్థంభం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ ఏర్పాటుతో ఆలయానికి కొత్త అందం వస్తుందని అభిప్రాయపడ్డారు.

## ప్రజాస్వామ్యం గెలిచింది : టిడిపి నాయకులు




పుత్తూరు, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : మూడేళ్ల క్రితం తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడును అప్పటి వైసిపి ప్రభుత్వం అన్యాయంగా అరెస్ట్ చేసి 53 రోజులు జైలులో పెట్టినందుకు నిరసనగా బుధవారం పట్టణ టిడిపి నాయకులు 53 దీపాలు వెలిగించి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాలి జీవరత్నంనాయుడు, ఎన్. ఎన్.ధనపాల్ మాట్లాడుతూ చంద్రబాబు అప్రజాస్వామిక అరెస్ట్‌కు నేటితో మూడేళ్లు పూర్తయిన సందర్భంగా అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తున్నామన్నారు. అన్యాయంగా అరెస్ట్ చేశారని చివరకు ప్రజాస్వామ్యం, నిజమే గెలిచిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు రావిళ్ల మాధవనాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఏలుమలై రెడ్డి, ఐటిడిపి కన్వీనర్ ఎం.ఈశ్వర్‌యాదవ్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు హేమాద్రి, ఇంకా నాయకులు సుబ్రమణ్యంనాయుడు, జెసిబి మాధవ, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలే లక్ష్యం: బొజ్జల బృందమ్మ



తొట్టంబేడు సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: రాబోయే పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో పనిచేయాలని బొజ్జల బృందమ్మ పిలుపు నిచ్చారు. తెలుగుదేశం పార్టీ ప్రతి నెలా రెండవ బుధవారం నిర్వహించే మండల స్థాయి సమావేశంలో భాగంగా తొట్టంబేడు మండల అధ్యక్షుడు రావిళ్ల మునిరాజ నాయుడు ఆధ్వర్యంలో బోనపల్లిలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బొజ్జల బృందమ్మ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం, చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గడపకు తీసుకెళ్లాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో నాయకులు, కార్యకర్తలు ముందంజలో ఉండాలని సూచించారు. ప్రజల్లో పార్టీ ఆదరణను మరింత పెంచేలా సేవ చేయాలని, ప్రతి గ్రామంలోనూ కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలని కోరారు. పంచాయతీ ఎన్నికల్లో కూటమి జెండా ఎగరాలంటే ఇప్పటి నుంచే బూత్ స్థాయి నుంచి బలమైన వ్యూహంతో ముందుకు వెళ్లాలని, ప్రతి గ్రామంలో యువత, మహిళలను పార్టీ వైపు ఆకర్షించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల నాయకులు 9 బూతుల ఇంచార్జ్ లెక్కల మురళి నాయుడు, కొర్రపాటి వాసు నాయుడు మహిళా మండలి అధ్యక్షురాలు రమాప్రభ, చిల్లకూరు మని, సురేంద్ర, మాజీ జెడ్పిటిసి వెంకటాచలం, వివిధ గ్రామాల ఇన్చార్జులు, క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిజం గెలిచింది.. చంద్రగిరిలో టిడిపి ఐక్య సందేశం

### చంద్రబాబు అరెస్టు ఘటనకు మూడేళ్లు-53 కొవ్వొత్తులతో సంఘీభావం




తిరుపతి రూరల్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నిజం గెలిచింది కార్యక్రమం రాజకీయ వాతావరణాన్ని మళ్లీ వేడెక్కించింది. స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి కొవ్వొత్తులు చేతపట్టి, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకి సంఘీభావం తెలిపారు. ప్రజాస్వామ్యంలో నిజం, న్యాయం, ధర్మం ఎప్పటికీ గెలుస్తూనే ఉంటాయి. దానికి ఈ రోజు జరిగిన కార్యక్రమమే నిదర్శనం అని ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. మూడేళ్ల క్రితం ఇదే రోజున వైసీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడని అక్రమంగా అరెస్ట్ చేసి నిర్బంధించిన ఘటనను ఈ సందర్భంగా గుర్తు చేశారు. తిరుపతి రూరల్ టిడిపి అధ్యక్షుడు ఏ ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగుజాతి మొత్తం 53 రోజుల పాటు నిరసనలు తెలుపుతూ నిజం గెలవాలి అనే నినాదంతో చంద్రబాబుకు మద్దతుగా నిలిచిందని వివరించారు. ఆ నాటి చీకటి రోజుల్ని స్మరించుకుంటూ, ఈ కార్యక్రమంలో ప్రతీకాత్మకంగా 53 కొవ్వొత్తులను వెలిగించారు. మేమున్నాం చంద్రబాబు అంటూ నినాదాలతో పార్టీ శ్రేణులు కార్యాలయ ప్రాంగణాన్ని మార్మోగించాయి. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐక్యతను చాటుకున్నారు. రాజకీయంగా కీలక సమయంలో నిర్వహించిన ఈ కార్యక్రమం చంద్రగిరి నియోజకవర్గంలో టిడిపి శక్తిసామర్థ్యాలను మరోసారి ప్రదర్శించిందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

## -భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట చర్యలు



తిరుమల, సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 15 నుండి 23వరకు, అక్టోబర్ 12 నుండి 20వ తేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. 14వ తేదీ సాయంత్రం 7 గంటలకు అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. సెప్టెంబర్ 15న సాయంత్రం 5.30 నుండి రాత్రి 7 గంటల మధ్య మీన లగ్నంలో ధ్వజారోహణం నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలకు దేశం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది. ప్రతి భక్తుడికి సౌకర్యవంతమైన దర్శనం, సురక్షితమైన వాతావరణం, మెరుగైన వసతులు కల్పించడమే టిటిడి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఈఓ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా టిటిడి పోలీస్, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పటిష్టమైన, సమగ్ర ఏర్పాట్లు చేపట్టింది. శ్రీవారి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విజయవంతంగా నిర్వహించేందుకు టిటిడి సిద్ధమైంది. బుధవారం తిరుమల అన్నమయ్యభవనంలో బోర్డు సమావేశం జరిగింది. తిరుమల భక్తులకు ఇకపై బీమా సదుపాయం వర్తింపజేస్తున్నారు. సహజ మరణానికి 2 లక్షల బీమా పథకానికి ఎల్ఐసికి 2.12 కోట్ల రూపాయలు ప్రీమియం చెల్లింపుకు సిద్ధమైంది. పారిశుద్ధ్య సిబ్బందికి రవాణా ఛార్జీల కోసం మూడేళ్లకు 1.60 కోట్లు కేటాయించారు. నారాయణవనం ఆలయంలో అమ్మవారి పద్మపీఠానికి బంగారు తాపడం చేయాలని నిర్ణయించారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌కు ఆమోదించిన 49 కోట్ల ఆర్థిక సహాయంలో రెండో విడతగా 7.56 కోట్లు విడుదల చేయాలని బోర్డు నిర్ణయించింది. టిటిడి ఈఓ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఓలు డాక్టర్ ఎ.శరత్, ప్రభల గోపీనాథ్, బోర్డు సభ్యులు

# సూళ్ళూరుపేట డివిజన్

## ఎన్టీఆర్ భరోసాకు 365 దరఖాస్తులు : ఎంపీడీవో



బాలాయపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: మండలంలో ఎన్టీఆర్ భరోసాకు 365 మంది దరఖాస్తు చేయగా 212 మంది రిజిస్ట్రేషన్లు జరిగాయి అని ఎంపీడీవో దాసరి నారాయణ తెలిపారు. ఈ నెల 16వ తేదీ వరకు సచివాలయాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు దరఖాస్తులు చేసుకోవచ్చు అని చెప్పారు. మండలంలోని అన్ని సచివాలయాల్లో దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.

## సీఎం విషయంలో న్యాయమే గెలిచింది

### - మండల టిడిపి అధ్యక్షులు రాయి సత్యం నాయుడు



బాలాయపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: సీఎం నారా చంద్రబాబు నాయుడు విషయంలో గత వైసిపి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిన న్యాయమే గెలిచిందని మండల టిడిపి అధ్యక్షులు రాయి సత్యం నాయుడు తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో న్యాయం గెలిచిందని కొవ్వొత్తులతో ప్రదర్శన చేశారు. వైసిపి పెట్టిన అక్రమ కేసుల్లో సీఎం చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యం వల్లే వచ్చాడని తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ సీఎం చంద్రబాబు నాయుడుని విజన్ ఉన్న నాయకుడిగా చెప్పుకుంటున్నట్లు తెలిపారు. పలు అంశాలపై చర్చించారు. నాయకులు కోటేశ్వరరావు, సురేందర్ రెడ్డి, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ మహిళలకు కొండంత అండ...చాగణం ట్రస్ట్





పెళ్లకూరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: పెళ్లకూరులో స్థానికంగా ఉన్న చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ఎంతోమంది పేద నిరుద్యోగ మహిళలకు అండగా నిలుస్తుంది. ఈ ట్రస్ట్ ద్వారా జిల్లాలో పెళ్ళకూరు మండలంతో పాటు చుట్టుపక్కల ఉన్న నాయుడుపేట, శ్రీకాళహస్తి, వెంకటగిరి, బుచ్చినాయుడు కండ్రిగ, తొట్టంబేడు దొరవారిసత్రం మండలాలలో ఉన్న పేద మధ్యతరగతి నిరుద్యోగ మహిళలకు అనేక రకాల జీవనోపాధి కలిగించే టైలరింగ్, అల్లికలు, మగ్గం వర్క్, కంప్యూటర్, డ్రైవింగ్ మొదలైన వాటిల్లో ఉచితంగా శిక్షణ ఇచ్చి జీవితంలో వారి యొక్క ఆర్థిక స్థితిని మెరుగుపరచు కోవడానికి సహాయపడుతుంది. ఇక్కడ శిక్షణ పూర్తి చేసుకున్న సుమారు 300 మంది మహిళలుకు మంగళవారం నాడు ట్రస్ట్ ఎండి చాగణం, గౌరీ శంకర్ చేతుల మీదుగా అర్హత పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ట్రస్టును తమ తల్లిదండ్రుల పేరు మీద తన బాధ్యతగా సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలనే ఉద్దేశంతో స్థాపించడం జరిగిందని దీని ద్వారా ప్రజలకు అనేక ప్రజా ఉపయోగ కార్యక్రమాలు నిరంతరం చేయడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగానే నిరుద్యోగ మహిళా మణులకు వృత్తి విద్యలో శిక్షణ ఇచ్చి వారు స్వసక్తితో స్వయం ఉపాధి పొంది సమాజంలో గౌరవించబడేలా చేయాలనే సంకల్పంతో అనేక రకాల వృత్తి విద్య కోర్సులను ట్రస్ట్‌లో నేర్పించడం జరుగుతుందని దీనిని నిరుద్యోగ మహిళలు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొని అర్హత పత్రాలను పొందిన మహిళలు మాట్లాడుతూ చాగణం ట్రస్ట్ నేర్పిన ఈ వృత్తి విద్య ద్వారా మా కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచుకుంటున్నామని దానితోపాటు సమాజంలో మాకంటూ ఒక గౌరవం ఏర్పరచుకుంటున్నామని ఇదంతా మా జీవితాల్లో వెలుగు నింపిన చాగణం ట్రస్ట్ దే అన్నారు. ట్రస్ట్ యొక్క రుణం మరువలేనిది అంటూ ఆనందం వ్యక్తం చేస్తూ ట్రస్ట్ చైర్మన్ గౌరీ శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి మీ సహకారం మరువలేనిది



తడ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : గ్రామాల అభివృద్ధిలో అధికారులకు మీరు అందించిన సహాయ సహకారాలు మరువలేనివని తడ ఎంపీడీవో శేఖర్ నాయక్ పేర్కొన్నారు. ఎంపిటీసీలు ఎంపీపీల పదవీకాలం సెప్టెంబర్ నెలతో ముగియ నుండడంతో చివరి సర్వసభ్య సమావేశం సర్వసాధారణంగా సాగింది యధావిధిగా పలు శాఖలు సర్వసభ్య సమావేశానికి డుమ్మా కొట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడానికి ప్రజల సమస్య లను పరిష్కరించడానికి ముందుకొచ్చి ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజా ప్రతి నిధులుగా పదవీకాలం ముగిసినప్పటికీ ప్రజా సమస్యలపై ఎప్పుడూ పోరాడు తూనే ఉండాలని మునుముందు మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని సూచించారు. పలువురు ఎంపీటీసీలు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతో ముందుకొచ్చినప్పటికీ గత ప్రభుత్వం సహకారం లేకపోవడంతో అనుకున్న రీతిలో లేకపోవడంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేకపోయామని పేర్కొన్నారు. ఎంపీపీ రఘు మాట్లాడుతూ అధికారులు సహాయ సహకారాలు అందించారని కొనియాడారు. వైస్ ఎంపీపీ కుప్పంపాటి వెంకటేష్ మాట్లాడుతూ పదవి కాలం ముగిసినప్పటికీ ప్రజా సమస్యలపై ఎప్పుడూ పోరాడుతూనే ఉంటామని తెలియజేశారు. జెడ్పీటీసీ ఎంపీపీలను ఎంపీటీసీలను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఇందుమతి, గండవరం సురేష్ రెడ్డి, టికే శ్రీనివాసన్, రవి, మునస్వామి రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అధిక పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలి



తడ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : తడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు, బీవీ పాలెం అంగన్వాడి కేంద్రం నందు బుధవారం సూళ్లూరుపేట స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ్ మహా కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భవతులు బాలింతలు చిన్నపిల్లల తల్లులు ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని నూనె చక్కెర ఉప్పు సరైన మోతాదులో ఉపయోగించాలని ఆకుకూరలు కూరగాయలు పండ్లు ఆహారంగా తీసుకోవాలని ఆహారపు అలవాట్లు గురించి సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ జ్యోతి కిరణ్, అంగన్వాడిసూపర్వైజర్ లక్ష్మీనారాయణమ్మ, ఆరోగ్యశాఖ అధికారులు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.


## శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ అమ్మవారి దేవస్థానం

వెంకటగిరి టౌన్, వెంకటగిరి మండలం, తిరుపతి జిల్లా

**బహిరంగ వేలం ప్రకటన**

తిరుపతి జిల్లా, వెంకటగిరి టౌన్ మరియు మండలంలో వెలసియున్న శ్రీ పోలేరమ్మ అమ్మవారి దేవస్థానమునకు చెందిన దిగువ హక్కులకు గాను తేది 17-09-2026న గురువారం మధ్యాహ్నం 4.00గం.లకు అమ్మవారి దేవస్థానము వద్ద దేవదాయ ధర్మాదాయశాఖ అధికారులు మరియు పురప్రజల సమక్షమున కార్యనిర్వహణాధికారి వారిచే బహిరంగ వేలం పాట నిర్వహించబడును.

| వ.నెం. టెండర్ వివరములు | వేలం డిపాజిట్ | వేలం కాలపరిమితి |
|---|---|---|
| 1. శ్రీ అమ్మవారికి సమర్పించిన చీరలు, రవికలు సేకరించుకొను హక్కు | రు.25,000/- | 01.10.2026 నుండి 30.09.2027 వరకు |
| 2. శ్రీ అమ్మవారికి సమర్పించిన చీరలు, రవికలు సేకరించుకొను హక్కు | రు.10,000/- | 01.10.2026 నుండి 30.09.2027 వరకు |
| 3.పొలి టెంకాయ చిప్పల సేకరణ హక్కు | రు.10,000/- | 01.11.2026 నుండి 31.10.2027 వరకు |

**షరతులు :** (1) వేలంపాటలో పాల్గొనువారు ఆయా హక్కులకు ఎదురుగా కనపరచిన వేలం డిపాజిట్ కార్యనిర్వహణాధికారి, శ్రీ పోలేరమ్మ అమ్మవారి దేవస్థానము, వెంకటగిరి, పేరిట తీయబడిన డి.డి. లేదా నగదు రూపములో మాత్రమే చెల్లించవలెను. (చెక్కులు స్వీకరించబడవు) (2) నెం.1 మరియు 2నకు కాలపరిమితి తేది 01.11.2026 నుండి తేది 31.10.2027 వరకు. (3) ప్రతి సంవత్సరము శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతర సందర్భముగా బుధ, గురువారములలో వచ్చు రవికలు, చీరలు, కొబ్బరి చిప్పలు, పొలి టెంకాయ చిప్పలు లైసెన్స్‌దారుడికి చెందవు. పై రోజులలో తప్ప మిగిలిన రోజులలో సేకరించుకొను హక్కు కలదు.

మిగిలిన వివరములు దేవస్థాన కార్యాలయము నందు అడిగి తెలుసుకొనవచ్చును.

తేది: 02.09.2026 కార్యనిర్వహణాధికారి

